# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# తెలంగాణ రాష్ట్ర కమిటీ

తేది: 21-7-2020.

పత్రిక ప్రకటన

**కరోనావైరస్ సోకి ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న వరవరరావును వెంటనే జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేద్దాం!**

**ఉపా, ఎన్ఐఎ కేసులను ఎత్తివేయాలి. అడవుల నుండి గ్రేహౌండ్స్ బలగాలను ఉపసంహరించాలి.**

## నిరసనగా జూలై 25న తెలంగాణ రాష్ట్ర బంద్‌ను పాటిద్దాం!

భీమాకోరేగాం అక్రమ కేసులో అకారణంగా జైలు శిక్ష అనుభవిస్తున్న విప్లవకవి, రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త అయిన వరవరరావుకు కరోనా వైరస్ అంటుకొని ఆరోగ్య పరిస్థితి విషమయంగా మారింది. ఆయన్ని జూలై 14 తారీఖున ముంబాయి లోని తలోజా జైలు నుండి జెజె ఆసుపత్రిలో చేర్చారు. ఆ వెంటనే సెయింట్ జార్జ్ ఆసుపత్రిలోకి మార్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపైన డాక్టర్లు సరియైన ఆరోగ్య బులిటిన్‌ను ప్రకపటించడం లేదు. ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఆయన జైలులో ఉన్నప్పుడు తనకు తాను నడవలేకపోవడం, టాయిలెట్‌కు వెళ్ళలేకపోవటంతో పాటు కనీసం బ్రెష్ చేసుకునే శక్తి కూడ కొల్పోయాడు. ఆయన జైలుకు వెళ్ళేనాటికే అనేక వ్యాధులతో బాధపడుతున్నాడు.

కరోనావైరస్ వ్యాప్తి తరువాత ప్రజలు, మేధావులు, కవులు, ప్రజాస్వామికవాదులు, దేశ విదేశాల్లోని ప్రముఖులు, పార్లమెంట్ సభ్యులు 81 సంవత్సరాలు వయస్సున్న వరవరరావుకు కరోనా ముప్పు ఉందని, ఆయనకు బెయిల్ మంజూర్ చేయాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికి ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. కరోనా ముప్పు, ఆరోగ్యస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆయన పలుమార్లు న్యాయస్థానాలకు బెయిల్ గురించి పిటీషన్‌లు వేసుకునప్పటికీ వాటన్నిటిని కొట్టివేసి ఆయనకు బెయిల్ ఇవ్వటానికి నిరాకరించాయి. ఆరోగ్య పరిస్థితిపై సకాలంలో ఆయన కుటుంబానికి సమాచారం ప్రభుత్వం ఇవ్వటం లేదు. కనీసం ఆయనతో కుటుంబ సభ్యులకు ములాఖత్‌లకు కూడ పర్మీషన్ ఇవ్వడం లేదు. ఎంతో మంది కరోనావైరస్ ముప్పు గురించి ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. దానితో ఈ రోజు వరవరరావు కరోనావైరస్ సోకి ప్రాణప్రాయ స్థితిలో ఉన్నాడు.

ఆయన 81 సంవత్సరాల వృద్ధుడని, కరోనా ముప్పు ఉంటుందని, ఆయన జీవితంలో అనేక సార్లు జైలు శిక్ష జీవితం అనుభవించడమే కాకుండ అనేక కేసుల్లో బెయిల్ పొంది కూడ ఉన్నాడు. వరవరరావు విడుదలకు చొరవ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రికి ఎంతో మంది ప్రముఖులు విజ్ఞప్తి చేసినప్పటికీ ఆయన పట్టించుకోలేదు. వరవరరావు అరెస్టు కుట్రలో కేంద్రంలో మోడీ, అమిత్ షాలతో పాటు కేసీఆర్ కూడ భాగం పంచుకున్నాడు. కేసీఆర్ హిందూ ఫాసిస్టులతో చేయి కలిపి వరవరరావు అరెస్టుకు కుట్రపన్నాడు. వీరంతా కలిసి ఒక పథకం ప్రకారం వరవరరావును అక్రమ కేసులో ఇరికించారు.

వరవరరావు, సాయిబాబా, ఆనంద్ తేలు తుంబ్డే, సుధాభరద్వాజ్, వెర్నర్ గోంజాల్వేస్, గౌతమ్ నవలఖ తదితరులతో 12 మంది కవులు, రచయితలు, ప్రజాసంఘాల కార్యకర్తలను "అర్బన్ నక్సల్స్" అంటూ తప్పుడు ముద్ర వేస్తూ, భీమాకోరేగాం తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేశారు. వీరిలో ఎవరికి కనీసం బెయిల్స్ కూడ ఇవ్వడం లేదు. దేశంలో బ్రాహ్మనీయ హిందూ ఫాసిస్టులైన బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత విప్లవ, ప్రజాస్వామిక శక్తులపై దేశ వ్యాప్తంగా అణచివేత ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద ఆర్థిక ద్రవ్య సంక్షోభం, దేశంలో దివాళ తీస్తున్న ఆర్థిక పరిస్థితిలో ప్రజలు ఎక్కడిక్కడ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు తెల్పుతూ ఆందోళన చేపడుతున్నారు. ఈ ఆందోళనలను అణచడానికి "అర్బన్ నక్సల్స్" తకుడ్ తుక్‌డ్ గ్యాంగులంటూ ప్రభుత్వం, బిజెపి – ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు గ్యాంగ్‌లు తీవ్ర దమనకాండకు పాల్పడుతున్నాయి. ఈ సంవత్సరంలో ముందుకొచ్చిన కరోనావైరస్ మహమ్మారిని అరికట్టి ప్రజలకు సరైన వైద్య చికిత్సలు అందించకపోవడం, లాక్‌డౌన్‌ల పేరిట పేదల కడుపు కొట్టడం, ప్రజలపై నిర్బంధాన్ని అమలు చేయడం, కరోనాను అరికడుతున్నామని రోజు పాలక వర్గాలు బూటకపు ప్రచారాలు చేస్తూ వేలాది మంది మరణాలకు కారణమవుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కరోనా కాలంలో సంక్షోభం నుండి బయట పడడానికి ప్రజలపై క్రూరమైన నిర్బంధం, దోపిడీ రూపాలను అమలు చేస్తున్నాయి.

అనేక మంది పోరాటకారులను జైళ్ళల్లో అక్రమంగా నిర్బంధిస్తున్నాయి. అందుకని వరవరరావు, సాయిబాబా లతో పాటు అనేక మందికి ప్రభుత్వాలు కరోనా కాలంలో కూడ బెయిల్ ఇవ్వటానికి నిరాకరిస్తున్నారు.

ప్రియమైన ప్రజలారా!

విప్లవ కవి, రాజకీయవేత, సామాజిక కార్యకర్త అయిన వరవరరావు తెలుగు ప్రజల్లో అత్యంత గుర్తింపు కలిగిన వ్యక్తి. ఆయన తెలుగు

ప్రజలు జరిపిన అనేక ప్రజాస్వామిక ఉద్యమాల్లో తన రచనలతో, కవితాగానాలతో ఉద్యమాలకు దిశానిర్దేశం చేశాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో చురుకుగా 50 ఏళ్ళు పాల్గొన్నాడు. నక్సల్బరీ పోరాటాన్ని కవితాగానం చేసాడు. ఆయన ఈ పోరాటాల్లో భాగంగా అనేక కుట్ర కేసుల్లో అక్రమంగా ఇరికించబడి జైలు శిక్షలు అనుభవించారు. 80 ఏళ్ళ వయస్సులో కూడ ఆయన నమ్మిన ఆశయాల కోసం జైలు శిక్షలకు వెరవక పోరాడుతున్నాడు. నేడు తెలంగాణ ప్రజలందరు కలిసి కట్టుగా పోరాడి వరవరరావును రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇది తెలంగాణ ప్రజల బాధ్యతగా చేపట్టాల్సిన అవసరం ఉంది.

వరవరరావు, సాయిబాబాలతో పాటు తక్కిన 12 మందిని, మరెందరో ప్రజా సంఘాల కార్యకర్తలను జైళ్ళ నుండి బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేద్దాం. అందుకు తెలంగాణ రాష్ట్రంలో జూలై 25 తారీఖున సంపూర్ణంగా బంద్‌ను పాటించి ప్రభుత్వాల ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిద్దాం.

☆ **అర్బన్ నక్సల్స్ పేరిట అక్రమంగా అరెస్ట్ చేసిన వరవరరావు, సాయిబాబా లతో పాటు 12 మందిని ప్రభుత్వం బేషరత్‌గా విడుదల చేయాలి!**

☆ **హిందూ ఫాసిస్టులైన మోడీ, అమిత్ షా వారితో జత కలిసిన కేసీఆర్ కుట్రలను బహిర్గతం చేద్దాం!**

☆ **రాజకీయ ఖైదీలను బేషరత్‌గా విడుదల చేయాలి!**

☆ **60 ఏళ్ళు పైబడిన సాధారణ ఖైదీలనందరిని విడుదల చేయాలి!**

☆ **ప్రభుత్వ ఫాసిస్టు దమనకాండకు వ్యతిరేకంగా పోరాడుదాం!**

☆**ఉపా,ఎన్ఐఎ కేసులను ఎత్తివేయాలి.**

☆**అడవుల నుండి గ్రేహౌండ్స్ బలగాలను ఉపసంహరించాలి.**

**అధికార ప్రతినిధి**

**జగన్**

**తెలంగాణ రాష్ట్ర కమిటి**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**